ప్రజాశక్తి

మంగళవారం 2 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఎవరికైనా అన్యాయం జరిగితే

అది మన తప్పే..

- అర్హులందరికీ సంక్షేమం అందిస్తాం
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

పింఛన్లు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి-పంగులూరు

ప్రభుత్వ పథకాల పంపిణీలో అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం చేస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. ఎవరికైనా అన్యాయం జరిగితే అది మన తప్పేనని, ఆ తప్పు జరగకుండా గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు పరిశీలన చేయాలని పేర్కొన్నారు. పంగులూరులో సోమవారం ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ గ్యాస్ సబ్సిడీ, అన్నదాత సుఖీభవ, పెన్షన్లు.. అర్హులైన వారందరికీ అందిస్తామని చెప్పారు. ప్రస్తుతం కొత్తగా పెన్షన్లు రాలేదని, అవి వచ్చిన వెంటనే అర్హులైన వారికి అందజేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికి సిఎం ఆర్ఎఫ్ నుండి 1027 మందికి, ఎల్ఒసి ద్వారా 132 మందికి ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. ఇంకా 450 మందికి రావాల్సి ఉందని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 32 మందికి రూ.15.38 లక్షలు అందించినట్లు చెప్పారు. పంగులూరు, కొరిశపాడు మండలాలకు చెందిన 41 మందికి ▶ 2లో

మాట్లాడుతున్న మంత్రి స్వామి, పాల్గొన్న కలెక్టర్ తమీమ్అన్సారియా, ఎస్పీ దామోదర్, జేసీ, ఎంపీ, ఎమ్మెల్యేలు

అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారంపై దృష్టి

- బాధితులకు పరిహారం ఇచ్చేందుకు చర్యలు
- శ్మశాన వాటికల ఆధునీకరణకు ప్రతిపాదనలు
- అధికారులకు రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులు సత్వరం పరిష్కారం అయ్యేలా దృష్టి సారించడంతో పాటు బాధితులకు తక్షణమే పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లో జరిగిన ఎస్సి, ఎస్టి విజిలెన్స్, అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మంత్రి డిబివి స్వామి, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, సంతనూతలపాడు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బిఎన్.విజయకుమార్, జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్, కమిటీ సభ్యులతో కలసి జిల్లాలో నమోదైన ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు మంజూరు చేయాల్సిన పరిహారం, భూపరిహారం, ఉద్యోగ నియామకాలు వంటి అంశాలపై మంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఎస్సి, ఎస్టిల అభివద్ధి, సంక్షేమంతో పాటు వారి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాధిత కుటుంబాలకు భూ పరిహారం, కారుణ్య నియామకాల ప్రక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. 2023 నుండి నమోదైన కేసుల వారీగా మంత్రి సమీక్షిస్తూ.. బాధితులకు న్యాయం చేయడంలో ఎక్కడా రాజీ పడరాదన్నారు. విచారణ, పోలీసుల దర్యాప్తులో వేగం పెంచాలని న్యాయబద్ధంగా పరిష్కార మార్గం చూపాలన్నారు. ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా క్షేత్ర స్థాయిలో ▶ 2లో

దిగుమతులపై పన్ను రద్దును నిరసిస్తూ..

రైతుసంఘాల ధర్నా

▶ మెయిన్ 5లో

ధర్నా చేస్తున్న రైతుసంఘం నాయకులు, రైతులు

నల్లబర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

▶ 8లో

7 నుంచి సిఐటియు జిల్లా మహాసభలు

▶ మెయిన్ 6లో

జిల్లా వైపు చూడని కంపెనీలు

- రాష్ట్రంలో పలు జిల్లాల్లో పెట్టుబడులు.. ఉపాధికి నిర్ణయం
- జిల్లాకు సంస్థలను తేవడంలో పాలకపక్ష నేతల ప్రయత్నాలేవీ?
- ఉద్యోగాల్లేక ఖాళీగా యువత..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఇటీవల జరిగిన పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పెట్టుబడులు, ఉపాధి కల్పనపై భారీ లక్ష్యాలను నిర్దేశించారు. పలు జిల్లాల్లో రూ.53,922 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు 30 సంస్థలు సిద్ధమయ్యాయి. 83,437 మందికి ఉపాధి కల్పించేందుకు ఒప్పందాలు జరిగాయి. ఇందులో అనేక జిల్లాలు న్నాయి. రాష్ట్రంలో కీలక నగరాలూ ఉన్నాయి. ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఆక్వా, గ్రీన్ఎనర్జీ, సోలార్, బయోటెక్నాలజీ, హోటళ్లు, టూరిజం, ఆగ్రో ఫుడ్స్ తదితర రంగాల్లో ఈ 30 సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు జరిగాయి. అయితే ఈ ఒప్పందాల్లో బాపట్ల, ప్రకాశం జిల్లాలో ఒక్క సంస్థ కూడా పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రాలేదు. ఎక్కువగా చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, నెల్లూరు జిల్లాలోనే పెట్టుబడులు పెట్టేందుకు ఆయా సంస్థలు నిర్ణయించారు. వాస్తవానికి ఈ కంపెనీలు ఎక్కడ పెట్టుబడులు పెట్టాలన్నా రాష్ట్ర ప్రభుత్వం సూచన కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. అప్పుడు సిఎం చంద్రబాబు వద్ద గట్టి ప్రయత్నాలు చేస్తే జిల్లాకు ఈ సంస్థల్లో ఒకటీఅరా వచ్చే వీలుంది. ఈ తరహా యత్నాలు జరిగాయా? లేదా? అనేదీ ఆలోచించాలి. వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు చేసుకున్న ఒప్పందాల్లో మన జిల్లాకు ఏమీ దక్కలేదు. గతంలో కనిగిరి నియోజకవర్గంలో బయో ఇంధన పరిశ్రమ పెట్టేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చింది. దాని నిర్మాణ పనులు ▶ 2లో

45 ప్రజాశక్తి

ప్రజాశక్తి కి వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ముందుకు సాగుతున్న ప్రజాశక్తి దినపత్రిక జర్నలిస్టు మిత్రులకు సిబ్బందికి ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

పంచాయితీ కార్యదర్శులు

సి. యస్.పురం మండలం, ప్రకాశం జిల్లా.

అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారంపై దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

పౌరహక్కుల దినోత్సవాన్ని విస్తతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి గ్రామాల్లో స్మశాన వాటిక ఏర్పాటు, వాటి ఆధునీకరణకు అవసరమైన మేరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులకు సంబంధించి కేసుల ఫైలింగ్, ఏ దశలో ఉన్నాయి, నష్టపరిహారం చెల్లింపు వంటి వివరాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు.

పరిహారం చెల్లిస్తే బాధితులకు న్యాయం

జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు సకాలంలో పరిహారం చెల్లించినప్పుడే వారికి న్యాయం చేకూర్చినట్లు అవుతుందని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. ఇందుకు రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కమిటీ సభ్యులు సమావేశంలో ప్రస్తావించిన అంశాలను ప్రత్యేక దష్టి సారించి.. సత్వరం పరిష్కరించేలా అధికారులు శ్రద్ధ చూపాలన్నారు.

దర్యాప్తులో జాప్యం లేకుండా చర్యలు

బాధిత కుటుంబాలకు మేలు జరిగేలా దర్యాప్తులో జాప్యం లేకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ ఆదేశించారు. బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లింపులలో ఆలసత్వం ఒడకుండా పోలీసు శాఖ అధికారులు ప్రత్యేక దష్టి సారించడం జరుగుతుందన్నారు. కమిటీ అనధికార సభ్యులు పల్లె మనీందర్ దేవ్, మొలతోటి గురవయ్య, పొన్నర్సు సునీత, యనమదిని వెంకటేశ్వర్లు, కత్తి అన్నోజీ రావు, షేక్ వలీ సాహెబ్, షేక్ మొహమ్మద్ ఖాశిం మాట్లాడుతూ ఎస్‌సి ఎస్‌టి సబ్‌ప్లాన్ కచ్చితంగా అన్ని శాఖల్లో అమలు చేయడంతో పాటు ఎస్.సి, ఎస్.టి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన గ్రామాల్లో శ్మశానవాటికల ఏర్పాటు యర్రగొండపాలెం పరిధిలో కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వం జన్‌మన్ పథకంలో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలన్నారు. యూనిట్ విలువ పెంచడం చేయాలని కమిటీ దష్టికి తీసుకొచ్చారు. కమిటీ సభ్యులు పలు సమస్యలను జిల్లా అధికారుల దష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించాలని కోరారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవిన్యూ అధికారి బి.చినఓబులేసు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎం.లక్ష్మానాయక్, జిల్లా పరిషత్ సిఈఓ బి.చిరంజీవి, డిఆర్‌డిఏ పీడీ నారాయణ, డిటిడబ్ల్యుఒ వరలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అది మన తప్పే..

(మొదటిపేజీ తరువాయి)

రూ.19,28,404 అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్‌బాబు, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహశీల్దార్ పి.సింగారావు, ఎంపిడిఒ కె స్వరూపరాణి, జిల్లా డెయిరీ మాజీ చైర్మన్ బాలిన రామసుబ్బా రావు, బాచిన చెంచుప్రసాద్, మాజీ జడ్పీటిసి కర్రీ వెంకట సుబ్బారావు, నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న గ్రామస్తులు

కుక్కల బెడద నివారించాలని వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

మండలంలోని వేములకోట పంచాయతీలో వేములకోట, కొట్టాలపల్లి, వేములపేట గ్రామాల్లో అధికంగా ఉన్న కుక్కల బెడదను అరికట్టాలని ఆ పంచాయతీకి చెందిన వైసిపి నాయకుడు జంకె చిన్న వెంకటరెడ్డి సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాథ్‌కు సోమవారం నాటి గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. సుమారు 500కు పైగా కుక్కలు ఉన్నాయని, పిల్లలు పెద్దలు తేడా లేకుండా గాయపరుస్తు న్నాయని వివరించారు. తక్షణమే కుక్కల నుంచి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

చిట్టడవిలా పశు వైద్యశాల ప్రాంగణం

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు పశు వైద్యశాల పరిసరాలు మొత్తం ఏపుగా పెరిగిన కంప చెట్లు, పిచ్చి మొక్కలతో అధ్వానంగా మారి, చిట్టడవిని తలపిస్తోంది. దీంతో పసుపు పెంపకదారులు వైద్యశాలకు వెళ్లాలంటే తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పశు వైద్యశాలలో పెరిగిన పిచ్చి మొక్కలు కంప చెట్ల నుంచి తరచూ పాములు, విష సర్పాలు దర్శనమిస్తుండడంతో వైద్యశాలకు ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, అటుగా ప్రయాణించే బాటసారులు, గ్రంథాలయానికి వెళ్లే ప్రజలు విషసర్పాల వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వణికిపోతున్నారు. అంతేగాక ఈ పిచ్చి మొక్కలు, చిల్లచెట్ల పొదలలో పందులు స్థావరాలు ఏర్పాటు చేసుకొని పక్కనే ఉన్న రహదారిపై వెళ్తున్న వాహనదారులకు అడ్డుపడటంతో ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఆ ముళ్ళ పొదల్లో ఉన్న పందులు మృత్యువాత పడి దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు, విద్యార్థులు, కార్యాలయానికి వచ్చే పశు పెంపకదారులు నరకయాతన పడుతున్నారు. పందుల శరీర భాగాలను తినేందుకు వీధి కుక్కలు వస్తుండడంతో ఆందోళన నెలకొంటోంది. ప్రతి నెల మూడో శనివారం అన్ని కార్యాలయాల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలున్నప్పటికీ, వాటిని తుంగలో తొక్కి నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ప్రజలు పెదవిరుస్తున్నారు. మూడో శనివారం కృష్ణాష్టమి రావడంతో కొన్ని కార్యాలయాల వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. కానీ ఈ పశువైద్యశాల డాక్టర్ గాని, సిబ్బంది గాని పరిసరాలు శుభ్రం చేయడం మాట దేవుడెరుగు.. కనీసం మధ్యాహ్నం దాటిన తర్వాత ఒక్కరు కూడా లేకపోవడం గమనార్హం.ఇప్పటికైనా అధికారులు స్పందించి పశు వైద్యశాల పరిసరాలలో పెరిగిన కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించాలని, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని కోరుతున్నారు.

చిట్టడవిని తలపిస్తున్న పశువైద్యశాల ప్రాంగణం ఇదే!

స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో స్త్రీ శక్తి విజయోత్సవ కార్యక్రమం సోమవారం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం నుంచి మహిళలు భారీ ర్యాలీగా బయలుదేరి పంచాయతీ కార్యాలయ ఎదురుగా సభా కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణంపై సంతోషాన్ని సభాముఖంగా పంచుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలపై సంతోషంగా ఉన్నారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అని అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలందరూ ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చునన్నారు. అనంతరం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్లో బస్సు ఎక్కారు. మహిళలతో కలిసి బస్సులో కొద్దిదూరం ప్రయాణించారు. మహిళలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బండారు శ్రీనివాసులు, ఈఓఆర్‌డి రామసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, టీడీపీ నాయకులు వేగినాటి శ్రీనివాస్, చిట్యేల వెంగళరెడ్డి, మస్తాన్ వలి, పయ్యావుల ప్రసాద్, కాకర్ల కోటయ్య, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, మంత్రునాయక్, మహిళా నాయకురాలు రమణమ్మ, తోట మహేష్ నాయుడు, కంచర్ల సత్యనారాయణ గౌడ్, షేక్ వలి, యల్లయ్య, ఓర్సు వెంకటేశ్వర్లు, చీదేళ్ల నాగేశ్వరరావు, అచ్యుత్‌రావు, గంగయ్య, జనసేన నాయకులు ఆకుల రమేష్, చేదూరి కిశోర్, మల్లిఖార్జున పాల్గొన్నారు.

బస్సులో మహిళలతో ఎరిక్షన్‌బాబు

జిల్లా వైపు చూడని కంపెనీలు

(మొదటిపేజీ తరువాయి)

ఇంకా మొదలు కాలేదు. తర్వాత దొనకొండ వద్ద సోలార్ ప్లాంటును మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. ఇది కూడా ఇంకా కార్యరూపం దాల్చలేదు. ఇవి మినహా జిల్లాలో కొత్తగా పెట్టుబడులు పెట్టి సంస్థలు స్థాపించే దిశగా చర్యలు లేవు. ప్రయత్నాలూ లేవు. దీంతో జిల్లాలో చదువుకున్న యువత ఉద్యోగాల్లేక ఖాళీగానే కూర్చున్నారు. ఇంజనీరింగ్ పూర్తిచేసిన యువకులు అనేక మంది ఉద్యోగాల్లేక వ్యవసాయ పనులకు పోతున్నారు. చిన్నచిన్న ఉద్యోగాలు కూడా లేవు. రియల్‌ఎస్టేట్ సంస్థలకు ప్రమోషన్ ఏజంట్లుగా కూడా పోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక సంక్షోభం సాఫ్ట్‌వేర్ రంగాన్ని కుదిపేస్తోంది. ఈ రంగంలోనూ ఉద్యోగాలపై ప్రభావం తీవ్రంగా ఉంది. ఈ తరుణంలో ప్రభుత్వం ప్రోత్సహించి పెట్టుబడులు పెట్టించే దిశగా చేపట్టే చర్యల్లో జిల్లాకు స్థానం లేదు. కారణం రాజకీయంగా బలమైన ప్రయత్నాలు లేకపోవడమే. జిల్లాలో అనేక ప్రాంతాల్లో పరిశ్రమలకు అవకాశాలున్నాయి. గతంలో ప్రకటించిన ఆక్వా ప్రాసెసింగ్ పరిశ్రమ కూడా రాలేదు. దొనకొండ, కనిగిరి వద్ద ప్రతిపాదిత పరిశ్రమల కేంద్రాలు అదేవిధంగా ఉన్నాయి. వాన్‌పిక్‌కు భారీగా భూమి ఇచ్చారు. కోర్టు కేసులతో పదిహేనేళ్లుగా ఆ భూములు వృథాగా పడి ఉన్నాయి. పరిశ్రమలు లేవు. చివరికి ట్రిపుల్‌ఐటీ కాలేజీ కూడా నిర్మాణం కాలేదు. జిల్లాలో సుబాబుల్, జామాయిల్ విస్తారంగా సాగవుతోంది. కాగితం పరిశ్రమకు అవకాశం ఉంది. గతంలో రామాయపట్నం వద్ద శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం మారాక ఆ సంస్థ వెళ్లిపోయింది. పండ్ల తోటలున్నాయి. జ్యూస్ పరిశ్రమలకు అవకాశాలున్నాయి. పొగాకు పంట ఆధారంగా కొన్ని పరిశ్రమలు పెట్టడానికి వీలుంది. పొగాకు పండని ప్రాంతాల్లో వీటిని పెట్టారు. సిగరెట్ ఫ్యాక్టరీ ఒక్కటి కూడా పొగాకు పండించే ప్రాంతాల్లో లేదు. పండించిన పంటలు నిల్వకు ప్రాసెసింగు యూనిట్లు ఏర్పాటుకు అవకాశం ఉంది. ఇవీ జరగలేదు. సహజవనరుల ఆధారంగా అనేక పరిశ్రమలకు మార్గాలున్నాయి. వాటిని వదిలేశారు. జిల్లాకే తలమానికంగా ఉన్న పాలపొడి ఫ్యాక్టరీని మూతపెట్టారు. ఇప్పటికైనా పాలకపక్ష నేతలు కూటమి పాలనలో ఏంచేశామనే దానికైనా జిల్లాకు కొత్తగా భారీగా ఉపాధి కల్పించేలా పరిశ్రమ తెస్తారని ఆశిద్దాం.

లింకు దస్తావేజులు పోయినవి

మల్లెల రామిరెడ్డి తండ్రి రామసుబ్బారెడ్డి అనునేను జల సూత్రం పెదరామ గోవిందులు తాలుకా ఆస్తికి సంబంధించిన నెం. **598/1997** నెంబరు గల ఒరిజినల్ లింకు దస్తావేజు **26-08-2025** తేదిన పెద్దన్నపాలెం నుండి దొనకొండకు జిరాక్స్ నిమిత్తం తీసుకొని వస్తుండగా మార్గ మధ్యలో పోయినది వెతికినను దొరకలేదు. దస్తావేజు దొరికినవారు దయచేసి నాకు అందజేయవలసినదిగా మనవి.

చిరునామా: **మల్లెల రామిరెడ్డి తండ్రి రామసుబ్బారెడ్డి**
పెద్దన్నపాలెం (గ్రామం & పోస్టు)
దొనకొండ (మండలం) ప్రకాశం జిల్లా
ఎ.పి. సెల్: 9542886755

మహారాజశ్రీ పర్చూరు సివిల్ జడ్జి
(సీనియర్ డివిజన్) కోర్టులో
FDP No : 242/2018
in
OS No : 83/1984

కొల్లా స్వామి @ వెంకటేశ్వర్లు (died) వగైరాలు .... పిటీషనర్లు
V/s
కొల్లా లక్ష్మయ్య (died) వగైరాలు.... రెస్పాండెంట్లు

To
R19) కొల్లా శివ ఫణీంద్ర చౌదరి
S/o లేటు శ్రీనివాసరావు,
R/o కొల్లావారిపాలెం (Po)
Now residence at విద్యానగర్, గుంటూరు.

నోటీసు

పై నంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తంది:08-09-2025 తేదీకి వాయిదా అయిఉన్నది .సదరు తేదీన పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో ఉదయం గం 10-30 ని.లకు హాజరై మీఆక్షేపణలు తెలుపు కొనవచ్చును. లేనిఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ :-08-09-2025
స్థలం: పర్చూరు
తేదీ : 01-09-2025 ఇట్లు
మండవ వీరాంజనేయులు
పిటీషనర్ల తరపు న్యాయవాది

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
A.S.No: 8/2019

సురభి పెద సుబ్బారావు వగైరా ....వాదులు
Vs
యర్రగుంట్ల వెంకటేశ్వర్లు (డైడ్) వగైరా ..... ప్రతివాదులు

To
(R7) శెట్టి పద్మావతి W/o రామ సుబ్బారావు
ఉద్యోగి, ఒంగోలు పట్టణం, ప్రకాశం జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్.

పై నంబరు దావాలో మీరు కోర్టుకు హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు మీకు పలుమార్లు నోటీసులు పంపించినను, తీసుకొనుక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం కోర్టు వాయిదా 04-09-2025 ఉదయం 10.30 గం.లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

వాయిదా తేది: 04-09-2025
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో//
అద్దంకి
తేది :28-08-2025 ఇట్లు
అడుసుమల్లి నాగార్జునరావు B.A. B.L
న్యాయవాది అద్దంకి, బాపట్ల జిల్లా.
సెల్ నెం : 98485 72442

ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No : 322/2023
in
OS No : 220/201

కోడెల సాంబశివరావు ....DHR
AND
బొల్లినేని అశోక్ కుమార్ (డైడ్)వగైరాలు...JDRS

To.
3nd JDR
బొల్లినేని ఘనశ్యామ్ S/o లేటు అశోక్‌కుమార్
R/o ఎనికపాడు గ్రామం, సంతనూతలపాడు మండలం
4th JDR
బొల్లినేని వేద శ్యామ్ S/o లేటు అశోక్ కుమార్
R/o ఎనిక పాడు గ్రామం సంతనూతలపాడు మండలం

పై నంబరు EPలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ముట్టనందున, కోర్టు వారు మీనోటిసు నిమిత్తము తేది : 12-9-2025న వాయిదా వేశినారు, తేది 12-9-2025న మీరు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేక లాయరు గారి ద్వారా గానీ హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియచేయగలరు, లేని యడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడునని తెలియ చేయడమైనది.

వాయిదా తేది: 12-9-2025.
// కోర్టు వారి అనుమతితో //
ఇట్లు
యం.గంగాధరరావు. B.A, BL.,
కె.శివప్రసాదరావు, B.Sc, B.L.,
DHR తరపు అద్వకేట్స్ ఒంగోలు
సెల్ : 9866729690

మృతి చెందిన వేజండ్ల గంగాధర్

టీడీపీతోనే మహిళా సాధికారత

స్త్రీశక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే బిఎన్

ప్రజాశక్తి-మద్దిపాడు

మహిళలు అన్ని రంగాలలో ముందు ఉన్నారంటే దానికి కారణం టిడిపినే అని ఎమ్మెల్యే బి.ఎన్ విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులో సోమవారం స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. తన హయాంలో ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. నారా లోకేష్ యువకులం పాదయాత్రలో భాగంగా నియోజకవర్గంలో పర్యటించినప్పుడు మహిళలు సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు అన్నారు. మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ఎంతోమంది మహిళలకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టి నేటికీ 30 ఏళ్లు అయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు మహిళలను శాలువాలతో సత్కరించారు. ఘడియపుడి మాజీ సర్పంచ్ అన్నమనేని సుబ్బారావు గ్రామంలోని ఓ దళిత కుటుంబానికి దత్తత తీసుకొని 50,000 ఆర్థిక సాయం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. రాచవారి పాలెం, ఇనమనమెల్లురు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని మహిళలు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం జాతీయస్థాయిలో ఉత్తమ సర్పంచి అవార్డు అందుకున్న ఏడుగుండ్లపాడు సర్పంచ్ దాసరి శిల్పా సౌందర్యను ఘనంగా సత్కరించారు. అనంతరం సభకు వచ్చిన వారికి భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పుగుండూరి నాగేశ్వర రావు, మందపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ సలహాదారులు మండవ జయంత్ బాబు, గొల్లపూడి సుబ్బారావు, మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి వెంకటప్రసాద్, అంగన్ వాడి డ్వాక్రా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆచంట సునీత, మహిళా నాయకురాలు ఆరికట్ల సుమతి, మల్లవరం శ్రీవారి ఆలయం చైర్మన్ మార్నేని రాఘవ, ఎస్ఎస్–ఎల్ మండల అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్, నాగన్న పాలెం సర్పంచ్ కాకర్ల విజయ్, పెనుమాక సుధాకర్, జనసేన మండల నాయకులు నున్నా బాలసుబ్రమణ్యం, ముల్లూరు మురళి, ఎద్దు రాంబాబు, గంగవరపు జోసెఫ్, దోప్పా శేషయ్య, నవులూరి శివకష్ణ, శుద్ధపల్లి అనిల్, సత్తుపల్లి నరసింహారావు, రాయపాటి శ్రీనివాసరావు, వేల్పుల నాగరాజు, వెల్లంపల్లి ఎంపిటీసీ దుర్గా భవాని, వడ్డంపూడి శ్రీనివాసరావు, దాసరి రమేష్, అధికారులు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు, వివిధ పదవులు పొందిన నాయకులు, నియోజకవర్గ నుంచి దాదాపు 2000 మందికి పైగా డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్

శింగరాయకొండ: స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఇచ్చినందుకు సోమవారం సాయంత్రం శింగరాయకొండలో మహిళలు ర్యాలీ నిర్వహించి పాలాభిషేకం చేశారు. పోలీస్ స్టేషన్ నుంచి కందుకూరు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, స్వామిల, దామచర్ల సత్యాలకు మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూనపరెడ్డి హైమావతి, పార్టీ అధ్యక్షులు మించల బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి మూల్లపూడి సత్యనారాయణ, పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, సుదర్శి ప్రసాదరావు, కూనపురెడ్డి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బస్సు కింద పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-కొండపి

ఆర్టీసి బస్సు క్రింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన కొండపి – అనకర్లపూడి గ్రామాల మధ్య శాంతినికేతన్ హైస్కూల్ దగ్గర చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిపూడి మండలం చిలంకూరు గ్రామానికి చెందిన వేజండ్ల గంగాధర్(26) చిన్న వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. చిన్న వయస్సు నుంచే అమ్మమ్మ, నాయనమ్మ దగ్గర పెరగాడు. గత 10 నెల క్రిందట చీమకుర్తి మండలం బూసరపల్లి గ్రామానికి చెందిన మనీషాను వివాహం చేసుకోని బూసరపల్లి గ్రామంలో అత్తమామాల దగ్గరనే ఉంటూ ఉండేవాడు. సోమవారం నాడు సంతనూతలపాడు మండలం మద్దులూరులో వారి బంధువుల ఫంక్షన్‌కు గంగాధర్, మనీషా ఇద్దరు ద్విచక్రవాహనంపై వచ్చారు. భార్యను ఫంక్షన్ దగ్గర వదిలివేసి కొండపిలో చిన్నచిన్న వస్తువుల కొనడం కోసం ద్విచక్రవాహనంపై కొండపికి వచ్చారు. కొండపిలో పని ముగించుకొని తిరిగి ద్విచక్రవాహనంపై మద్దులూరుకు వెళుతుండగా కొండపి నుంచి ఒంగోలుకు వెళ్తున్న బస్సును గంగాదర్ క్రాస్ చేస్తుండగా వాహనం అదుపుతప్పి బస్సు వెనక టైరు క్రిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. కొండపి ఎస్ఐ ప్రేమకుమార్ కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నారు. మృతదేహాన్ని కొండపి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

ప్రజా ప్రయోజనాల పేరుతో వేధింపులు

నాగార్జున రెడ్డిని విచారించాలని ఆందోళన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నాయుడు నాగార్జున రెడ్డి అనే వ్యక్తి జర్నలిస్టు ముసుగులో ప్రజలపై, అధికారులపై తన స్వలాభానికి ఫిర్యాదులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతూ ఆస్తులు కూడబెట్టిన విషయమై కూడా సమగ్ర విచారణ జరిపించాలని వేటపాలెం మండలం రామన్నపేటకు చెందిన నరగళ్ళ హరీష్, దేవన లీల వెంకటేష్‌లు పలువురితో కలసి జిల్లా కలెక్టర్ జె వెంకటమురళికి సోమవారం ఫిర్యాదు చేశారు. సమాచార హక్కు చట్టంను, లోకాయుక్త, వ్యక్తిగత ఫిర్యాదులు మొత్తం కలిపి 5 వేల వరకు దాఖలు చేసిన నాగార్జున రెడ్డి అధికారులను, ప్రైవేటు వ్యక్తుల ను బ్లాక్ మెయిల్ చేసి విలువైన నివాస గృహాలు, ప్లాట్లు సంపా దించినట్లు ఆరోపించారు. ఈ మేరకు బాపట్ల కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రజా ప్రయోజనాల ముసుగులో వేధింపులకు పాల్పడుతున్న నాయుడు నాగార్జున రెడ్డిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు ఆందోళనకు దిగారు. నాగార్జున రెడ్డి తమతో పాటు పలువురిపై అక్రమ పిటిషన్లు పెడుతూ నగదు వసూళ్ళు చేస్తున్నాడని ఆరోపించారు. అధికా రులు కూడా వాస్తవాలను పరిశీలించకుండా అతని పిటిషన్లపై స్పందిస్తున్నారని పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా నుంచి రి యల్ ఎస్టేట్ వరకు నాగార్జున చెరలో అనేక మంది చిక్కుకు న్నారు. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హరీష్ డిమాండ్ చేశారు. నాగార్జున రెడ్డి నుంచి చీరాల ప్రజలను రక్షిం చాలంటూ విజ్ఞప్తి చేశారు. అధికారులు విచారణ జరపకుంటే ఈ సమస్యను మంత్రి నారా లోకేష్ దష్టికి తీసుకెళ్తామన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి1 పరిధిలో మంగళవారం సివిఎన్ రీడింగ్ రూమ్ ఎదురుగా ఉన్న పెద్ద చెట్లు తొలగించటం కోసం 33 కెవి హాస్పటల్ ఫీడర్ మీద పనిచేస్తున్నందున 11కెవి మున్సిపల్ ఫీడర్‌లలో ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, మున్సిపల్ ఆఫీస్, శివాలయం, సివిఎన్ రీడింగ్ రూమ్, గాంధీరోడ్, ఏనుగు చెట్టు, మాతాశిశు వైద్యశాల, కోర్ట్ సెంటర్, సెంట్రల్ కేఫ్, శ్రీగిరి కొండమీద, తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఒంగోలు టౌన్ డిఇఇ కెవి.పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

అనుమానంతో పథకం ప్రకారమే హత్య

వెంకటాపురంలో భార్యని హత్య చేసిన భర్త అరెస్టు

ప్రజాశక్తి-బేస్తవారిపేట

గత నెల 22వ తేదీన మండలంలోని వెంకటాపురం గ్రామ పొలాల్లో గుర్రైన పగ్గాల రామలక్ష్మమ్మను భర్త పగ్గాల వెంకటేశ్వర్లు అనుమానంతో పథకం ప్రకారమే హత్య చేశాడని సర్కిల్ ఇన్స్పెక్టర్ కొమర మల్లికార్జున తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పెళ్లయినప్పటి నుంచి వెంకటేశ్వర్లుకు తన భార్యపై అనుమానం ఉండేది. అనుమానం పెరిగి భార్యని ఎలాగైనా హతమార్చాలని, పొలంలో పని ఉందని చెప్పి భార్యను బైక్‌పై ఎక్కించుకొని తీసుకెళ్లాడు. పథకం ప్రకారం తాను ముందుగానే గొడ్డలి ఏర్పాటు చేసుకొని రామలక్ష్మమ్మ ముందు వెళ్తుండగా వైపు నుంచి మెడపై గొంతుపై గొడ్డలితో నరికాడు. దీంతో తీవ్ర రామలక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటనపై వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం పంచాయతీ కార్యాలయ సమీపంలో పగ్గాల వెంకటేశ్వర్లు ఉన్నట్లు సమాచారం అందడంతో అరెస్ట్ చేసి హత్యకు ఉపయోగించిన గొడ్డలిని, రక్తం మరకల చొక్కాను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. గిద్దలూరు కోర్టులో హాజరుపరచగా నిందితుడికి రిమాండ్ విధించినట్లు సిఐ మల్లికార్జున తెలిపారు.

మాట్లాడుతున్న సిఐ మల్లికార్జున

అర్హుల పింఛన్లు తొలగించం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వెలిగండ్ల

అర్హత ఉన్నవారికి పింఛన్లు తొలగించమని, ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెలా ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మొగళ్ళురులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు పింఛన్లు తొలగిస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అపోహాలు నమ్మవద్దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని, ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు సంతోషంగా ఉన్నారని అన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బైసాని సుబ్రహ్మణ్యం, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు షరీఫ్, పల్నాటి కోటిరెడ్డి, సోబిరాల వేణుగోపాల్, సోమిశెట్టి సుబ్బారావు, ఎంపిడిఓ మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

నేడు మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-దర్శి

దర్శి పట్టణం కురిచేడు రోడ్‌లోని పిటిఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో 2వ తేది ఉదయం 10 గంటల నుంచి జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు దర్శి టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళాలో 10వ, 12వ, ఐటిఐ, బి.టెక్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు, పురుషులు మరియు మహిళలు, 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసు గలవారు ఫ్రెషర్స్ అయినా లేదా అనుభవజ్ఞులైనా ఈ జాబ్ మేళాలో పాల్గొని తగిన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. దర్శి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి తప్పక వినియోగించుకోవాలని డాక్టర్ గొట్టిపాటి గొట్టిపాటి లక్ష్మి తెలిపారు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

చోరీ కేసుల్లో నిందితురాలు అరెస్టు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితురాలిని పోలీసులు అరెస్టు చేశారు. సుమారు రూ.8 లక్షల విలువైన బంగారపు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంకు చెందిన అమావాస్య నరసమ్మ దొంగతనాలకు పాల్పడుతుంటుంది. స్థానికంగా అందరికీ తెలిసిపోవడంతో మకాం సింగరాయకొండకు మార్చి అక్కడ అమావాస్య విజయ్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుని, తేనె అమ్ముతున్నట్లు తిరుగుతూ దొంగతనాలు చేస్తూ ఉంటుంది. ఈమెపై నెల్లూరు, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో పలు కేసులు నమోదయ్యాయి.జనవరి 16 ఒంగోలులో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలి బ్యాగులో బంగారం వస్తువులను దొంగిలించడంతో ఒంగోలు పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు సీసీఎస్ సిఐ ఎస్.జగదీష్, సి.ఐ వై.నాగరాజు మరియు ఒంగోలు సి.సి.ఎస్ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. సోమవారం ఒంగోలు ట్రంకురోడ్డు భాగ్యనగర్ నాలుగో లైనులో నిందితురాలిని అదుపులోకి తీసుకొని బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన ఒంగోలు సీసీఎస్ సి.ఐ యస్.జగదీష్, సి.ఐ వై. నాగరాజు, ఏఎస్ఐ టి.బాలంజనేయులు, కానిస్టేబుల్స్ కె.రవి, సిహెచ్.అంజిబాబు, పి.రఘు, మహిళా కానిస్టేబుల్ వి.లక్ష్మి, మహిళా హోంగార్డు సుజాతలను ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అభినందించారు.

చంద్రబాబుకు గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-దర్శి

ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేసి 30 సంవత్సరాలు అయిన సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబునాయుడు లాంటి దేశం గర్వించే నాయకుడి నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందన్నారు. అటు పార్టీ, ఇటు ప్రజలే జీవితంగా అనునిత్యం తపించే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు.

వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

కార్మికుల వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి - వేమూరు

పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు మండల కార్యదర్శి బి అగస్టిన్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు బి సుశీలకు సిఐటియు అధ్యర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అగస్టిన్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా రూ.21వేల వేతనం ఇవ్వాలని అన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు పంచాయతీ కమిషనర్ జూన్ 20న ఇచ్చిన ఆదేశాల ప్రకారం అక్యూపేషన్ హెల్త్ అలవేన్స్ రు.4వేలు కలిపి ఇవ్వాలని కోరారు. పంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు చేసే పనిలో తేడా లేదని, కానీ వేతనాల్లో తేడా ఎందుకని ప్రశ్నచారు. పంచాయతీ కార్మికులకు ఇచ్చిన 132, 142, 680 జీఒలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏకరూప దుస్తులు, సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులు ఇవ్వాలని అన్నారు. రూ.10లక్షల భీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు దహన సంస్కారాలకు రూ.15వేలు ఇవ్వాలని కోరారు. కనుమూరి నాగేశ్వరావు, ఎన్ కిరణ్, సిహెచ్ ఏనోకు, ఎం సుబ్బయ్య, ఇ రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఒ శ్రీలక్ష్మి

కెజిబివి విద్యార్థులకు పథకాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

జిల్లాస్థాయి గట్కా ఛాంపియన్‌లో అండర్ 14, 17 పోటీల్లో మండలంలోని ఏల్చూరు కెజిబివి పాఠశాల విద్యార్థినిలు పాల్గొని తమ సత్తా చాటారు. పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థిని ఎస్ అమూల్య బంగారు పతకం సాధించగా, 9వ తరగతి విద్యార్థిని ఐ సౌజన్య, 10వ తరగతి విద్యార్థిని ఎల్ హేమ, ఆర్ అంజలి కాంస్య పతకం సాధించారు. విద్యార్థులతోపాటు కోచ్‌గా వ్యవహరించిన అఖిల్, పరియస్‌ను పాఠశాల ఎస్ఓ శ్రీలక్ష్మి, సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

కేఫ్ ప్రారంభిస్తున్న మంత్రి సోదరులు శివప్రసాద్

ఆర్ఆర్ కేఫ్ ప్రారంభం

ప్రజాశక్తి - రేపల్లె

తేనీటి ప్రియులు కోసం పట్టణంలో ఇరానీ చాయ్ రుచులతో ఆర్ఆర్ కేఫ్ ఏర్పాటు చెయ్యటం అభినందనీయమని మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. అరవపల్లి రోడ్డులో జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ కేఫ్ ప్రారంభించారు. హైదరాబాద్, ముంబై వంటి నగరాల్లో ప్రసిద్ధి చెందిన ఇరానీ చాయ్ పట్టణ ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావటం హర్షణీయం అన్నారు. నిర్వాహకులు మహేష్, గూడపాటి శ్రీనివాసరావు, మోపిదేవి వెంకటరమణారావు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, కమతం సాంబశివరావు, కాంగ్రెస్ మాజీ నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు, ఎఎంసి మాజీ చైర్మన్ దేవగిరి సాంబశివరావు, వైస్ చైర్మన్ టివికె గుప్తా పాల్గొన్నారు.

పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలి

కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో బర్లి పొగాకు సాగు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ జె వెంకట మురళికి సోమవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ నాణ్యత లేదనే పేరుతో కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన పొగాకును పెద్ద ఎత్తున తిరస్కరిస్తున్నారని తెలిపారు. ధర తగ్గిస్తున్నారని అన్నారు. దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. రైతాంగం సుదూర ప్రాంతాలకు వెళ్లి పొగాకు అమ్ముకోవాల్సి వస్తుందని, అందువల్ల రవాణా చార్జీల భారం పెరుగుతుందన్నారు. తక్షణమే పర్చూరు, ఇంకొల్లు, పంగులూరు మార్కెట్ యార్డ్‌ల్లోనే పొగాకు కొనాలని కోరారు. గోదాములు నిండుకున్నాయనే కారణంతో పంగులూరు మండల రైతులు 80 కిలోమీటర్ల దూరంలోని పొదిలికి వెళ్ళి అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికీ నల్లబర్లీ పొగాకు కొనుగోలు ప్రారంభించి 70 రోజులు దాటినా నగదు చెల్లించలేదని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంబమై వ్యవసాయం చేసేందుకు ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ విధంగా చేయడం సరైంది కాదని అన్నారు. తక్షణమే డబ్బు చెల్లించాలని కోరారు. ఇంకా రైతులు వద్ద 30శాతం దాకా పొగాకు ఉందని, దీన్ని కూడా పూర్తిగా కొనుగోలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ అనేక సమస్యలు ఉన్నాయని, వాటన్నిటిని పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి రామారావు, ఎన్ బాబురావు, ఇంకొల్లు, పర్చూరు మండలాల రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

విజనరీ సిఎం చంద్రబాబు: ఏలూరి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పేదల సంక్షేమమే లక్ష్యంగా సంస్కరణలకు రూపకల్పన చేసి, విజన్ అనే ఆయుధంతో తెలుగు రాష్ట్రాల ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన స్వాప్నికుడు సిఎం చంద్రబాబు అని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మండలంలోని ఇసుక దర్శిలోని క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు సిఎంగా 30ఏళ్లు పూర్తి చేసిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. 1995లో సిఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నవంబర్ 1న 'ప్రజల వద్దకు పాలన' అనే మహోన్నత కార్యక్రమంతో నూతన ప్రగతికి బాటలు వేశారని అన్నారు. 1997 జనవరి 1న జన్మభూమి కార్యక్రమంతో ఉమ్మడి రాష్ట్రంలో శ్రమదానం, సమగ్ర గ్రామీణాభివృద్ధి, మైక్రో ప్లానింగును ప్రోత్సహించారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో రూ.500 కోట్లతో జన్మభూమి 2.0కి శ్రీకారం చుట్టబోతున్నారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్ర సిఎంగా చంద్రబాబు 1996లో 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమాన్ని చేపట్టి ప్రజా చైతన్యంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛత, పచ్చదనాన్ని పెంచారని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం పీ4 విధానానికి శ్రీకారం చుట్టి అమలకు పూనుకున్నారని అన్నారు. 'పున్నయ్య కమిషన్' సూచలు అమలు చేసి ఎస్సీల రక్షణకు ఒక నిర్దిష్ట కమిషన్ ఏర్పాటు చేశారని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 33 శాతం వాటా లభించిందని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలులో ఉన్నా ఆంధ్రప్రదేశ్‌లో 50శాతం వరకు పెంచారని అన్నారు.

బాపట్ల : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా 1995 సిఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి అనేక పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత దక్కించుకున్నారని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. సిఎంగా పగ్గాలు చేపట్టిన చంద్రబాబు నవంబర్ 1న ప్రజల వద్దకు పాలనతో నూతన ప్రగతికి బాటలు వేశారని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రతో పల్లెల నుంచి పట్టణాల వరకు పర్యావరణ సంరక్షణే ధ్యేయంగా ప్రజల్లో చైతన్యం కల్పించే దిశగా కృషి చేస్తుందన్నారు. ప్రతి పేదవాడికి రూ.5కే నాణ్యమైన భోజనం అందించేలా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారని అన్నారు.

వేమూరు : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, సిఎం చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు నక్కా ఆనందబాబు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. గత మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేస్తూ రాష్ట్రానికి అనేక సంస్కరణలు, పథకాలు, అభివృద్ధి పనులు చేశారని అన్నారు. విజన్ 2020తరహాలో 2047తో ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - వేటపాలెం

ఆగస్టు 29, 30 తేదీల్లో భీమవరం వెస్ట్ బెర్రీ స్కూల్ నందు నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో మండలంలోని పందిళ్ళపల్లి జెడ్‌పి హైస్కూలుకు చెందిన ఎం యతిన్ కార్తికేయ 'ఫాయిల్' విభాగంలో రాష్ట్ర స్థాయి తృతీయ స్థానం పొంది కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం తలమల దీప్తి, పిఇటి కర్ణ నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు విద్యార్థి కార్తికేయను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితా పరమేశ్వరి, శ్రీనివాసరావు, భవానీ దేవి, సూర్యనారాయణ, బ్రహ్మయ్య, ప్రసన్నాంజనేయులు, రాజా పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక తహాశీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో సిపిఎం ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపిడిఒ సుబ్బారావుకు సిపిఎం నాయకులు బొనిగల సుబ్బారావు, పి నాగమల్లేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లూరు గ్రామంలో గత పది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్డుకి ఇరుపక్కల మురికి కాలవలోకి మురుగు నీరు చేరి పొర్లి రోడ్లపై ప్రవహిస్తుందని అన్నారు. దీనికి తోడు కృష్ణా నదికి వరదలు రావడం, కొల్లూరు కరకట్టకు వరద నీరు రావడం, ఆ నీరు నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా పెరగడంతో ప్రజలకు విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా బారిన పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు చల్లాలని, ప్రజల ఆరోగ్యం కాపాడాలని కోరారు. కార్యక్రమంలో లింగనేని వాసు, లింగినేని శ్రీను, శాంతి కుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కె జగదీష్ బాబు

ప్రామ్టే ఇంజినీరింగ్ వర్క్ షాపు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ప్రాంప్ట్ ఇంజినీరింగ్‌పై 3 రోజుల వర్క్ షాపు సోమవారం ప్రారంభించారని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. కళాశాల్లోని సిఎస్ఇ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు బిటెక్ విద్యార్థులకు వర్క్ షాపు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాపును హైదరాబాద్‌లోని ఇండిఎన్ సర్వర్స్ సిఇఒ డి సాయి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు హెచ్ఒడి సి హరి కిషన్ తెలిపారు. డైరెక్టర్ సిఎస్ రావు ట్లాడుతూ ప్రాక్ట్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంజినీరింగ్‌లో ఎంతో ప్రాముఖ్యత వహిస్తున్నదని తెలిపారు.

హెచ్ఎం గింజుపల్లి వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న దృశ్యం

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

ప్రజాశక్తి- సంతమాగులూరు

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్రని ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. మండలంలోని వెల్లలచెరువు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గింజుపల్లి వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ సభలో మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న గింజుపల్లి వెంకటేశ్వర్లు 39ఏళ్లుగా క్రమశిక్షణ, అంకితభావంతో ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావించారని అన్నారు. వేలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూనే కుటుంబ ఉన్నతి కోసం అహర్నిశలు శ్రమించారని అన్నారు. జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ చేశారని అన్నారు. అనంతరం గింజుపల్లి వెంకటేశ్వర్లు ఆయన సతీమణి రజినినీ ఘనంగా సన్మానించారు. ఎంఈఓలు దినేష్ కుమార్, ఆలూరి శ్రీనివాసరావు, చింతా రామారావు, చింతా గోవిందు, చింతా శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

కరేడు రైతులపై నిర్బంధం దారుణం

బీసీవై పార్టీ నాయకుడు రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి-శింగరాయకొండ

కరేడు రైతులపై నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీవై పార్టీ నాయకుడు రామచంద్ర యాదవ్ తెలిపారు. రైతులు తనను కలడం నేరమా అని ఆయన ప్రశ్నించారు. విండో సోల్ కంపెనీకి భూములు ఇవ్వమని రైతులు పోరాడుతున్నట్లు తెలిపారు. ఆ పోరాటానికి మద్దతుగా నిలిచిన తనను రైతులు కలవడానికి వస్తుంటే వారిపై ప్రభుత్వం పోలీసులు అత్యంత క్రూరంగా నిర్బంధాన్ని ప్రయోగించినట్లు తెలిపారు. రైతులను అడ్డుకోవడం దుర్మార్గమని తెలిపారు. విజయవాడ నుంచి పుంగనూరు వెళ్తూ నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు రైతులను జరుగుమల్లి మండలం కలికివాయి, బిట్రగుంట పెట్రోల్ బంకు దగ్గర ఓ హోటల్ వద్దకు తరలివచ్చిన రైతులు, ప్రజలను, మత్స్యకారులను, కూలీలను కలిసి రామచంద్ర యాదవ్ మాట్లాడారు. తొలుత ప్రకాశం జిల్లా పోలీసులు పెరల్ డిస్టలరి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మన్నేరు అవతల నెల్లూరు జిల్లా కావడంతో అక్కడ 30 ఆక్ట్ అమల్లో ఉందని రైతులు బయటకు రారాదని అంటూ కందుకూరు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒంగోలు నుంచి ప్రకాశం జిల్లా పోలీసులు ప్రకాశం జిల్లా బార్డర్ అయిన మన్నేరు ఒడ్డు వరకు బందోబస్తు ఏర్పాటు చేశారు.అయినప్పటికీ రైతులు ఎలాగైనా రామచంద్ర యాదవ్‌ను కలిసి తమ సమస్యలను వివరించాలన్న ఒకరికొకరికి తెలియకుండా వచ్చారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కరేడు రైతుల భూముల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి చర్చిస్తానని తెలిపారు. కరేడు రైతులను కలిచేందుకు అనుమతి కోసం కోర్టులో పిటీషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. కోర్టు అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. ఒకవేళ కోర్టు అనుమతి రాకపోతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కరేడు రైతుల ఉద్యమానికి సంఘీభావంగా నిలవడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరేడు గ్రామంలో 30 యాక్ట్ అమలు చేస్తూ ప్రజల్ల రాకపోకలపై పోలీసులు అత్యంత దుర్మార్గంగా నిర్బంధాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. 30 యాక్ట్ రద్దుచేసి ప్రజల స్వేచ్ఛగా తిరిగే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీసులను అడ్డం పెట్టుకొని సోలార్ కంపెనీ యాజమాన్యం భూములు తీసుకోలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరేడు రైతు ఉద్యమ నాయకులు మిరియం శ్రీనివాసులు, దాచూరి వెంక రెడ్డి, ఓరా శ్రీనివాసరావు, చిట్టా సుబ్బారెడ్డి, ఆవుల యానాది, మాజీ సర్పంచి కొక్కిలగడ్డ కష్ణారావు, రామాల కష్ణారెడ్డి, తెల్లపాటి కష్ణ, కలికి శివారెడ్డి, తెడ్డు శ్రీనివాసుల రెడ్డి, బట్టిపాలెం రాజు లక్ష్మీనారాయణ, నాగూర్ తదితరులు పాల్గొన్నారు

రామచంద్ర యాదవ్ ను కలిసి సమస్యలు వివరిస్తున్న గ్రామస్తులు

రక్తదానం చేస్తున్న కానిస్టేబుల్ చక్రవర్తి

ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తదానం

ప్రజాశక్తి-టంగుటూరు

ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తికి హార్ట్ సర్జరీ నిమిత్తం రక్తం అవసరమని తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యుడు, కానిస్టేబుల్ బచ్చుల చక్రవర్తి స్పందించారు. కిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి రక్తదానం చేశారు. ఆపద సమయంలో ఆదుకొని రక్తదానం చేసి ప్రాణదానం చేసిన బచ్చుల చక్రవర్తికి పేషెంట్ తరపు బంధువులు కతజ్ఞతలు తెలియజేశారు. రక్తదానం చేసిన బచ్చుల చక్రవర్తి సేవా భావాన్ని కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచి చైర్మన్ వెంకట రామాంజనేయులు , టంగుటూరు ఎస్ఐ నాగమల్లీశ్వరరావు, తోటి సిబ్బంది అభినందించారు.

శింగరాయకొండ : ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ చికిత్స పొందుతున్న ఒక వ్యక్తికి హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరం అని తెలుసుకున్న బ్లడ్ డోనార్స్. వాట్సాప్ గ్రూపు సభ్యుడు షేక్ మోసిన్ స్పందించారు. ఒంగోలు వెళ్లి న్యూ విజన్ బ్లడ్ బ్యాంక్ నందు రక్త దానం సోమవారం చేశాడు. ఆపద సమయంలో ఆదుకొని తన విలువైన సమయాన్ని వెచ్చించి వచ్చి రక్తదానం చేసిన షేక్ మోసిన్‌కు పేషెంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచి చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ రక్తదానం చేసిన షేక్ మోసిన్‌ను అభినందించారు.

నరసింహారావుకు నివాళి

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన టిడిపి బాపట్ల పార్లమెంట్ ఎస్‌టి సెల్ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీను తండ్రి నరసింహారావు ఇటీవల అనారోగ్యంతో మతి చెందాడు. అందులో భాగంగా మృతుడి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ మంగళవారం పరామర్శించారు. నరసింహారావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కనగాల శ్రీనివాసరావు, సొసైటీ ప్రెసిడెంట్ కాట్రగడ్డ చంద్ర బాబు, పెంట్యాల శ్రీనివాసరావు, వాసుమల్లి నాగార్జున, జాలాది సురేంద్ర, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

'విజయశ్రీ'లో జీర్ణకోశ వ్యాధులపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి- ఒంగోలుసిటీ

దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు విజయశ్రీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హాస్పిటల్‌లో జీర్ణకోశ వ్యాధులపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం తెల్లరేషన్ కార్డుదారులకు 50 శాతం రాయితీపై వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ వైద్యసేవలను ఓపీ విభాగంగాలో 49 మంది 7,350, గ్యాస్ట్రోస్కోపి విభాగంలో రూ.20,800,కొలనో స్కోపి విభాగంలో రూ.2, 000, రక్త పరీక్షల్లో రూ.19,000 మొత్తం రూ.49,150 రాయితీ పొందినట్లు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. తమ వైద్యశాలలో ప్రతినెలా ఒకటో తేదీన తెల్లరేషన్ కార్డు దారులకు 50 శాతం రాయితీపై వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వికలాంగులకు ప్రతి రోజూ 50 శాతం రాయితీపై వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా రెండో శనివారం హెపటైటిస్ బి,సి వ్యాధులకు ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. .

నేడు వైఎస్ఆర్ వర్ధంతి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళు లర్పించాలని వైసిపి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి తెలిపారు. సోమవారం ఏర్పాటు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పాలనకు నూతన నిర్వచనం ఇచ్చిన వైఎస్ఆర్‌చ, రైతులకు విద్యుత్ బకాయిల రద్దు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, 104 వాహన సేవలు, ఇళ్ల పంపిణీ, ముస్లింలకు రిజర్వేషన్లు, సాగునీటి ప్రాజెక్టులు వంటి అనేక ప్రజాహిత కార్యక్రమాలతో స్వర్ణయుగాన్ని సృష్టించారని గుర్తు చేశారు.

మంత్రి స్వామి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కొండపి

వినాయక చవితి పండుగ సందర్భంగా కొండపి మండలం చిన్నకండ్లగుంటలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గామంలోని యువకులు, మహిళలతో మాట్లాడారు. వినాయకుడు ఊరేగింపు, నిమర్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలచెన్నయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న మంత్రి స్వామి

పొగ నారుమడులు పరిశీలన

ప్రజాశక్తి-కొండపి

బోర్డు అమతించిన మేరకే రైతులు పొగాకు పంట సాగు చేయాలని వేలం నిర్వహణాదికారి జి.సునీల్‌కుమార్ తెలియచేశారు. కొండపి పొగాకు బోర్డు పరిధిలో సాగు చేసిన పొగనారుమడులను బోర్డు సిబ్బంది సోమవారం పరిశీలించారు. పొగాకు బోర్డు ఎప్‌సివి ఉన్న నిల్వలను దష్టిలో పెట్టుకుని, ఆంధ్రప్రదేశ్ లో 2025-26 పంట కాలానికి 142 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడవరం క్లస్టర్ ఫీల్డ్ అసిస్టెంట్ మౌనిక ,పెరిదేపి క్లస్టరు ఫీల్డ్ అసిస్టెంట్ గాయత్రి , పోలురెడ్డిపాలెం క్లస్టర్ ఫీల్డ్ అసిస్టెంట్ శిరీషా తదితరులు పాల్గొన్నారు.

అంగీకార పత్రాలు అందజేత

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

డిప్యూటీ సిఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన సేవా వారోత్సవాల్లో భాగంగా రక్త, కంటి, అవయవాలు దానం చేసేందుకు 100 మంది జనసైనికులు అనుమతి, అంగీకార పత్రాలు అందజేశారు.ఉప్పుగుండూరులో చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ వారికి ఈ పత్రాలు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పెంటాల శ్రీనివాసరావు, జనసేన నాయకులు పెంట్యాల వెంకటేశ్వర్లు, కిరణ్, చీరాల సాయి, కె.అనిల్,ఆనంద్ ఎం.గోపీ, కమల్, వినయ్, సాయి, నర్సింహా, సుభాష్,శ్రీను, నాగరాజు,కష్ణ, భరత్ పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి క్లస్టర్ పరిధిలోని తంగేళ్ల, ధర్మవరం, వెంకటకష్ణాపురం, కోయవారిపాలెం, తాటాకులపాలెం, ముక్కోడిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 722 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 515 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 207 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ. 301,సరాసరి ధర రూ. 208.38పైసలు పలికింది. వేలంలో 21 కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఎల్ఐసి సిబ్బంది

ఎల్ఐసి స్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-శింగరాయకొండ

భారత జీవన బీమా సంస్థ (ఎల్ఐసి) స్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి శింగరాయకొండ బ్రాంచి మేనేజర్ కె. కోటేశ్వరరావు మాట్లాడుతూ గత 69 సంవత్సరాల నుంచి ప్రజల అభిమానాన్ని, విశ్వాసాన్ని పొంది ప్రభుత్వ రంగానికి ఎక్కువ పెట్టుబడులు అందిస్తున్న సంస్థగా భారతీయ జీవిత బీమా సంస్థ ఎదిగినట్లు తెలిపారు. ప్రజలకు అందిస్తున్న విశ్వసనీయమైన బీమా సేవల ప్రాముఖ్యతను స్పష్టం చేస్తూ, ఎల్ఐసి ఆర్థిక భద్రత కల్పనలో సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్ డికెడి.ప్రసాద్, సిబ్బంది, పాలసీ హోల్డర్లు, ఏజెంట్లు పాల్గొన్నారు.

సందడిగా గణేష్ నిమజ్జనాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

వినాయక విగ్రహాల నిమజ్జనంతో పాకల తీరంలో సోమవారమూ సందడి నెలకొంది. 46 విగ్రహాలకు నిమజ్జనం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ఎస్ఐ బి. మహేంద్ర ఆధ్వర్యంలో భారీ బందోబస్తు చేర్పాటు చేశారు. నిమజ్జనాల సందర్భంగా తీరంగా వద్ద ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేయంతో అక్కడ పండుగ వాతావరం నెలకొంది.

నిమజ్జనంలో పాల్గొన్న గ్రామస్తులు

ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు

- నేటికి 3వేలకు పైగా పంపిణీ
- కార్పొరేట్‌కు ధీటుగా విద్యార్థులు రాణించాలి
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అందరికీ ఉచితంగా సైకిళ్లు అందజేస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇప్పటి వరకు వివిధ పాఠశాలల్లో 3వేలకుపైగా సైకిళ్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో 316 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను సోమవారం అందజేశారు. అసిస్ట్, మేఘా వంటి సంస్థల సిఎస్ఆర్ నిధులతో సైకిళ్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా రాణించాలని కోరారు. విద్యార్థులకు ఎలాంటి రాజకీయ రంగులు, గుర్తులు లేకుండా యూనిఫాం అందజేశామని గుర్తు చేశారు. సన్న బియ్యంతో రుచికరమైన భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, మంచి ఉపాధ్యాయులను ఇచ్చామని చెప్పారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. పంగులూరు హైస్కూలుకు భోజనశాల కావాలని అడిగారని, మంజూరు చేసేందుకు తీసుకుంటానని అన్నారు. పాఠశాల్లో పల్లపు ప్రాంతంలో మెరక తోలించుకునేందుకు సహకరిస్తానని చెప్పారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి 150 గ్రాములు బియ్యం ఇస్తుందని, అందులో తినటానికి ఒక కూర మాత్రమే వండేందుకు డబ్బులు ఇస్తున్నారని, 150 గ్రాముల బియ్యం అన్నం ఒక కూరతోనే తినాలంటే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని హెచ్ఎం సోమేపల్లి శ్రీనివాసరావు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా గ్రామస్తులు సహకారంతో నిధులు సమకూర్చుకొని 2వ కూర తయారు చేయాలని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్ట్ డైరెక్టర్ జాస్తి రంగారావు, అసోసియేట్ డైరెక్టర్ విష్ణుప్రియ పాల్గొన్నారు.

సైకిళ్లు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

విద్యోన్నతి స్కాలర్‌షిప్పులు పంపిణీ

పంగులూరు, అద్దంకి, ఇంకొల్లు మండలాల పరిధిలోని 10వ తరగతి విద్యార్థులకు విద్యోన్నతి ఫౌండేషన్ ఇచ్చే మెరిట్ స్కాలర్‌షిప్పులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ స్కాలర్‌షిప్పులు అందజేస్తున్న ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణను అభినందించారు. సిఎం చంద్రబాబు పి4 ద్వారా పేదలను ప్రోత్సహించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అదే తరహాలో విద్యోన్నతి ఫౌండేషన్ కృషి చేయడం మంచిదన్నారు. 30 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.3 లక్షలు పంపిణీ చేశారు.

అనుమతి లేని సంతాన సాఫల్య కేంద్రాలపై చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ అనుమతి లేకుండా సంతాన సాఫల్య కేంద్రాలు (ఫెర్టిలిటీ సెంటర్స్) నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి ఎస్ విజయమ్మ అన్నారు. సంతాన సాఫల్య కేంద్రాల నిర్వహణపై ఆమె సోమవారం మాట్లాడారు. సంతాన సాఫల్య కేంద్రాలన్నీ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. ఐవిఎఫ్ సెంటర్లకు సంబంధించిన రికార్డులు, రిపోర్టులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆస్పత్రులు, క్లినిక్‌లో గైనకాలజిస్ట్ ఐయుఐలు నిర్వహించినట్లు యితే ఆయా సెంటర్లను ఎఆర్‌టి యాక్టులో లెవెల్ 1గా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. ఆ విధంగా లేనియెడల ఫెర్టిలిటీ కేంద్రం సేవలని నేమ్ బోర్డ్ ప్రదర్శించరాదని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నడుపుతున్న ఫెర్టిలిటీ సెంటర్లపై ఎఆర్‌టి, సరోగసి యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అన్ని కార్పొరేట్ ఆసుపత్రులు, క్లినిక్కులు, నర్సింగ్ హోంలు, ల్యాబ్‌లు, ఐవిఎఫ్, సరోగసి సెంటర్ల యజమానులు కచ్చితంగా వారు అందించే వైద్యానికి సంబంధించిన ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు.

సూపరింటెండెంట్‌గా శ్రీదేవి

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సూపరింటెండెంట్‌గా కె శ్రీదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చీమకుర్తి ఎంపిడిఒ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ హోదాకు పదోన్నతిపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె ఎంపిడిఒ రాజేష్‌బాబును కలిసి జాయినింగ్ రిపోర్టు సమర్పించారు. ఆమెకు యుడిసి శ్రీధర్, సుధీర్, ప్రసాద్ తదితరులు స్వాగతం పలికారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

రోటరీ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా వైద్యశాల ప్రసూతి విభాగంలో పేద మహిళలకు పండ్లు, బాబ్బాలు, హగ్గీస్ చార్టర్ ప్రెసిడెంట్ అడ్డగడ మల్లికార్జునరావు ఆర్థిక సహకారంతో సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బాచిన నాగమల్లేశ్వరరావు, సెక్రటరీ ముప్పల వంశీ కృష్ణ, డాక్టర్ బోరుగడ్డ రవితేజ్ పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని గాజులపాలెం సచివాలయ పరిధిలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వృద్ధులు సచివాలయం వద్ద వేచి ఉండేటట్లు చేయడంతో ఆగ్రహించిన వృద్ధులు కమిషనర్‌కు పిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న కమిషనర్ బి రవీంద్ర అక్కడికి చేరుకొని పెన్షన్ లబ్ధిదారులు, సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. పూర్తి సమాచారం సేకరించిన అనంతరం సచివాలయ సిబ్బంది డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ పారేళ్ల ప్రదీప్ కుమార్, వెల్ఫేర్ సెక్రటరీ ఈపూరి లోకనాథం, ఏఎంఎ శైలజకు మెమో ఇచ్చారు. 24 గంటల్లోగా లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. లేకుంటే క్రమశిక్షణ చర్యలకు కలెక్టర్‌కు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు.

ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కారణంగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ఉపాధి అవకాశాలను కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఏఐటియుసి అధ్యక్షులు బండారు శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక శ్రీ లక్ష్మి గణపతి ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ కార్మికులు స్థానిక బస్టాండ్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ఆటలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారు ఎం శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సజ్జ విశ్వనాథం, ఆటో యూనియన్ అధ్యక్షులు కట్టా వెంకటేశ్వరరావు, నాగూర్ మీరా, పీటర్ పాల్, అశోక్, క్రాంతి చిన్నా, శ్రీనివాసరావు, నాయక్, నరసింహ, ఎం హరి, ఆనందరావు, అబ్రమ్, హెబ్రూ పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇళ్ల వద్దే పెన్షన్ల పంపిణీ

పెన్షన్లు అందజేస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సిఎం చంద్రబాబు పింఛన్ల పంపిణీలో ఇబ్బందులు లేకుండా చేస్తున్నారని శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని కోనంకి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. అనంతరం ఎస్సీ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. ఎంపీడిఒ కంభంపాటి నాగ సీతా రాంబాబు, టిడిపి నాయకులు కోటపాటి సురేష్ పాల్గొన్నారు.

అద్దంకి : పట్టణంలోని 8వ సచివాలయంలో 15, 16 వార్డుల్లో పెన్షన్ పంపిణీ చేశారు. సచివాలయం పరిధిలో కొత్తగా కంచపర్తి నాగలక్ష్మి, తన్నీరు అంజమ్మకు స్పోజ్ పింఛన్లు మంజూరు కావడంతో పంపిణీ చేశారు. సాహితీ కౌముది అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, చుండూరి మురళి సుధాకరరావు, ఎన్ఎస్ఎల్ అంకం నాగరాజు, ఎర్రాకుల వీరాంజనేయులు (బుజ్జి), కాలేషా బాబు విరాట్, విద్యాసాగర్, కుర్నేటి వెంకటసుబ్బారావు, (చిన్ని) చామర్తి శ్రీనివాసరావు, బాణాల రవి కుమార్, బొప్పూడి లక్ష్మీనారాయణ, మండలంలోని జార్లపాలెంలో ఎంపిడిఒ బి సింగయ్య పాల్గొన్నారు.

చీరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పింఛన్ పంపిణీ ఎమ్మెల్యే కొండయ్య స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. పట్టణంలోని 2వ వార్డు, విజయలక్ష్మీపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఎంఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాపట్ల : ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి అందజేశారు. పట్టణంలోని రైలు పేటలో పలుచోట్ల జరిగిన పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు.

అమృతలూరు : మండలంలోని ఇంటూరులో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

యద్దనపూడి : మండలంలోని అనంతవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంచాయతీ కార్యదర్శి దొప్పలపూడి మోహన్ బాబు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ భారతి, సర్వేయర్ అక్బర్, సీమ, యస్వంత్, శాంతి, స్వాతి, విఆర్‌ఒ శేషబాబు పాల్గొన్నారు.

వేటపాలెం : మండలంలోని అక్కయ్యపాలెం పంచాయతీ రామా పురంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సోమవారం చేశారు. స్వయంగా ఆయన లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు. లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా ఉదయం 7 గంటల నుంచే సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తున్నారని అన్నారు. టిడిపి మాజీ సర్పంచ్ జంగిలి రామారావు, బర్ల వెంకట శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కట్టా రాణి పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

అధిక ధరలకు యూరియా

ప్రజాశక్తి - వేమూరు

ఖరీఫ్ సీజన్లో రైతులకు సకాలంలో యూరియా అందక నానావస్థలు పడుతున్నారు. ఈపాటికే వరి నాట్లు పూర్తి చేసుకుని ఎరువుల కోసం రైతులు సిద్ధపడగా అవసరమైన కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నప్పటికీ యూరియా అందని ద్రాక్షలా మారింది. టన్నులకొద్దీ యూరియా ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద నిల్వ ఉంటుంది. కానీ రాయితీపై అందించే సొసైటీల్లో మాత్రం రైతులకు ఎక్కడ ఒక కట్ట యూరియా దొరకని పరిస్థితి నెలకొంది. ఎరువుల దుకాణదారులు యూరియా కట్ట ఎంఆర్పి రూ.266.50 ఉండగా పలుచోట్ల రూ.350 నుండి రూ.370 వరకు విక్రయిస్తున్నారు. అది కూడా కాంప్లెక్స్ ఎరువు రెండు కట్టలు కొంటే ఒక కట్ట యూరియా ఇస్తామనే నిబంధన చెబుతున్నారు. ఎమ్మార్పీ కంటే రూ.80 నుండి రూ.100కుపైగా అమ్ముతున్నారు. యూరియా లోడు వచ్చిందంటే ఆయా ప్రాంతాల్లోని అధికార పార్టీ నాయకులు మాత్రం దగ్గరుండి వాళ్లకు అవసరమైన రైతుకు అప్పగిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వేమూరు, భట్టిప్రోలు, అమర్తలూరు, చుండూరు మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. వ్యాపారులు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఒక దశలో యూరియాను వ్యాపారులు రూ.350 నుండి రూ.400 వరకు విక్రయిస్తున్నారని ఎఒ దృష్టికి తీసుకు వెళితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పకపోగా బాడుగ చార్జీలు, మూటా ఎత్తుడు, దించుడు కూలితో కలిపి తీసుకుంటున్నారని చెప్పటం కొసమెరుపు. ఇటీవల వేమూరు మండలం వెల్లబాడులో యూరియా లారీ రాగా ఆ ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన నాయకులు మాత్రమే వారికి అవసరమైన మేరకు తీసుకు వెళుతున్నారని, సంబంధిత అధికారులు ఏ ఒక్కరు అక్కడ లేరన్న సమాచారంతో వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు వెళ్లి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ అధికారులు స్పందించలేదని అశోక్ బాబు ఆరోపించారు. యూరియా అక్రమ నిల్వలు అధిక ధరలకు విక్రయించడ వంటి వాటిని అరికట్టేందుకు మండల స్థాయిలో అధికారుల టీం ఏర్పాటు చేశారు. ఆ టీంలు ప్రైవేటు వ్యాపారుల వద్ద ఉన్న నిల్వలు పరిశీలించి అధిక ధరలకు విక్రయించరాదని హెచ్చరించి వెళ్లిపోయిన అనంతరం యధావిధిగా వ్యాపారస్తులు అధిక ధరలు కొనసాగిస్తూనే ఉన్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న దుకాణాలపై కొరడా ఝులిపించి అక్రమ నిల్వలను వెలికి తీసి అందజేసే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

సిపిఎస్ రద్దు చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని కోరుతూ కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ సురేష్ కుమార్, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ వేటి ప్రసాద్ తదితరులు భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు.

కళాశాలకు కుర్చీలు అందజేస్తున్న దృశ్యం

కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాల సెమినార్ హాలుకు మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు 15కుర్చీలను బహుకరించారని విశ్రాంత ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి తెలిపారు. కాలేజీలో సమస్య చెప్పిన వెంటనే స్పందించారని తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని 18వ వార్డుకు చెందిన కారుమూరు కోటేశ్వరరావు కుటుంబ కలహాల కారణంగా సోమవారం క్షణికావేశానికి లోనై ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సిఐ మల్లికార్జునరావు ఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రజాశక్తి
మంగళవారం 2 సెప్టెంబర్ 2025

సమావేశంలో పాల్గొన్న ఆనందబాబు

పథకాలు సూపర్ హిట్

ప్రజాశక్తి - వేమూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని శాసన సభ్యులు ఆనందబాబు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఏపిఎంలు, సిసిలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయోత్సవ సభ బుధవారం వేమూరు ఎన్‌టిఆర్ పురవేదిక వద్ద నిర్వహించనున్నట్లు చెప్పారు.

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

పొగాకు రైతులు నిబంధనలు పాటించాలని ఎఒ కుమారి సూచించారు. 20 కంటే తక్కువగా తేమ ఉండాలని, చెక్కులు ఓపెన్ చేసినప్పుడు వేడి ఉండకూడదని, పొగాకు తేమ ఎక్కువై బూజు పట్టి ఉండకూడదని తెలిపారు. బొగులు, పండు గుల్ల ఉండకూడదని తెలిపారు.

వడ్డీవసూళ్లపై బాధితుల నిరసన

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక రామనగర్లోని ఎయు చిన్న తరహా ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకులో తాళ్లూరు మండలానికి చెందిన మాకాని అంజమ్మ రూ.50 వేల రుణం తీసుకోగా ఈఎంఐ చెల్లించ లేదని బ్యాంకు మేనేజర్ దురుసుగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. బ్యాంకు మేనేజర్ వైఖరి నిరసిస్తూ బ్యాంకు ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రతి నెల క్రమం తప్పకుండా ఈఎంఐ చెల్లిస్తుంటే సెప్టెంబర్ నెలలకు సంబంధించి 1న ఈఎంఐ చెల్లించవలసి ఉండగా 2వ తేది చెల్లిస్తామని బ్యాంకు మేనేజర్‌కు ఫోను ద్వారా సమాచారం ఇవ్వడంతో మేనేజర్ ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ కించపరిచారని బాధితురాలు తెలిపారు.

కారు ఢీ కొని ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - అద్దంకి

నామ్ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు శ్రీనగర్ కెనరా బ్యాంక్ సమీపం లో ముగ్గురు గాయపడ్డారు. దాదాపు 15 నిమిషాలు అక్కడే క్షతగాత్రులంతా నొప్పులు తాళలేక కేకలు వేస్తున్నప్పటికీ చుట్టుప్రక్కల వారు పట్టించుకున్న దాఖలాలు లేవు. అటుగా వస్తున్న యువకులు వారి ద్విచక్ర వాహనాలపై క్షతగాత్రు లను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆంబులెన్సులో ఒంగోలు తరలించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

డ్రైన్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - ముండ్లమూరు

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నారని ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని రమణారెడ్డివారిపాలెంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.26 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీకి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఒ ఎస్‌కె అబ్దుల్ రహీం, ఎపిఒ టి వెంకట్రావు, సర్పంచ్ చిమ్మిరి కోటేశ్వరమ్మ, ప్రసాదు, కంచుమాటి శ్రీను, కూరపాటి శ్రీనివాసరావు, సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి వరగాని పౌలు, వేముల సర్పంచ్ గజ్జల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు ఇందూరి పిచ్చిరెడ్డి, బ్రహ్మయ్య, బద్రి గోపాలరెడ్డి, జిల్లెల్ల మోడీ చౌదరి, మేదరమెట్ల వెంకటరావు, సొసైటీ అధ్యక్షులు కాటూరి గురవయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ప్రకారం విద్యాబోధన

ప్రజాశక్తి - పర్చూరు

అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యాబోధన నిర్వహించాలని ప్రత్యేక అధికారి, స్టేట్ మెంబర్ రమేష్ పేర్కొన్నారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో వివిధ పాఠశాలల హెచ్‌ఎంల సమావేశం సోమవారం నిర్వహించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. సమావేశంలో ఎంఈఓ శివ కోటేశ్వరరావు, వెంకట రామయ్య, నాగిరెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు నాణ్యతతో పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రజల సమస్యలు నాణ్యతతో పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో వినతి పత్రాలు స్వయంగా స్వీకరించారు. కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు అందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఇంటి వద్ద సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు పంపకుండా వాటిని తగలబెట్టి పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నారని అన్నారు. చెత్తను రోడ్లకు ఇరువైపులా వేయటం, కాల్వలలో, కుంటల్లో పడవేయడం, తగులబెట్టడం వంటివి చేస్తున్న గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులపై చర్యలు తీసుకోవడం

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వెంకట మురళి

జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. సిసిఆర్సి కార్డులు పొందిన రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు సహకరించడం లేదని అన్నారు. డ్రోన్ల కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డ్రోన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఎ శ్రీనివాసరావు, బాపట్ల ఆర్‌డిఒ గ్లోరియా పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బంగారు కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యమని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మండలంలోని ఈతేరు గ్రామంలో 15 బంగారు కుటుంబాలకు పంపిణీ చేసిన గేదెలను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. గ్రామంలో 150 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.50 వేల నుంచి రూ.2లక్షల వరకు గరిష్ఠంగా రుణ సదుపాయం కల్పించామన్నారు. మొత్తంగా రూ.15.30 లక్షలతో శాశ్వత జీవనోపాధి కల్పించామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీఒ గ్లోరియా,

గేదెలను పరిశీలిస్తున్న కలెక్టర్ జె వెంకట మురళి

తహసిల్దార్ సలీమా పాల్గొన్నారు. పింఛన్ లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ జె వెంకట మురళి కోరారు. మండలం ఈతేరులో కలెక్టర్ సోమవారం పింఛన్లను పంపిణీ చేశారు.

చట్టపరిధిలో విచారించి అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీలు పరిష్కరిస్తామని ఎస్పీ తుషార్ డూడి ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. 57 మంది అర్జీదారులు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, ఇతర పలు సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన

వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని పోలీస్ అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి జగదీష్ నాయక్, పిజిఆర్‌ఎస్ సెల్ ఎస్‌ఐ ఎ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మంత్రి వద్దకు నూజిల్లపల్లి డ్వాక్రా పంచాయితీ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని నూజిల్లపల్లి డ్వాక్రా గ్రూపుల వివాదం మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి చేరింది. రెండు వర్గాలకు చెందిన డ్వాక్రా మహిళలు పంగులూరు వచ్చిన ఆయన సమక్షంలో పంచాయతీ పెట్టడంతో ఇరువురిని మందలించారు. జాగ్రత్తగా పని చేసుకోమని సూచించారు. గ్రామంలో రెండు గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘం కింద 25 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. ఈ రెండు గ్రామైక్య సంఘాలు అవినీతి జరిగిందని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. గత కొంతకాలంగా అధికారులకు ఫిర్యాదు చేస్తూ వివాదాలు సృష్టించుకుంటూ ఉన్నారు. ఈ వివాదం స్థానిక వెలుగు కార్యాలయం తోపాటు జిల్లా కార్యాలయాల వెళ్లాయి. ఈ వివాదం గత కొంతకాలంగా అధికారులు, నాయకులకు తలనొప్పిగా మారింది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం పంగులూరు వస్తున్నాడన్న విషయం తెలిసుకున్న రెండు వర్గాలకు చెందిన డ్వాక్రా మహిళలు వచ్చి మంత్రి ముందు తమ వాదనలు వినిపించారు. ఈ విషయమై మంత్రి గొట్టిపాటి రవికుమార్ కలుగజేసుకొని డ్వాక్రా మహిళల విషయంలో రాజకీయాలు ఎందుకని, ఎవరి పని వాళ్లు జాగ్రత్తగా చేసుకోండని, గొడవలు పడి వివాదాల్లో పడకండని ఇరు పక్షాలను మందలించారు. మంత్రి అక్కడి నుండి వెళ్ళిన తర్వాత ఇరు పక్షాలు వాదులాడుకుంటూ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం సృష్టించారు. దీంతో తెలుగుదేశం నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, రావు రమేష్ బాబు కలుగజేసుకొని ఇరువర్గాలను సముదాయించి పంపించారు.

చుండూరు సిఐపై డిఎస్‌పికి ఫిర్యాదు

ప్రజాశక్తి - వేమూరు

వినాయకుని నిమర్జనలో భక్తులపై టిడిపి గుండాలతో కలిసి చుండూరు సిఐ శ్రీనివాసరావు దాడి చేసిన ఘటన చుండూరు మండలం కెఎన్ పల్లిలో చోటు చేసుకుందని సర్పంచి అంగిరేకుల నాగేశ్వరరావు డిఎస్‌పికి పిర్యాదు చేశారు. ఆదివారం రాత్రి నిమర్జనం చేసేందుకు గ్రామస్తులంతా ఊరేగింపుగా కొత్తపల్లి కాలువ వద్దకు చేరుకున్నారని తెలిపారు. అప్పటి వరకు సంతోషంగా ఉన్నత తాము చుండూరు సిఐ శ్రీనివాసరావు రాకతో కన్నీటి పరమయ్యామని సర్పంచ్ అంగిరేకుల నాగేశ్వరావు తెలిపారు. సిఐతో వచ్చిన టిడిపి నాయకులు కర్రలతో తమని కొట్టటమే కాక మహిళల మెడలోని తాళి బొట్టులను తెంచి తమ బంగారు ఆభరణాలు అపహరించారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుకున్న మహిళలను అసభ్యకరంగా దూషిస్తూ కింద పడవేసి కాళ్ళతో తన్ని మహిళల జాకెట్లు చించి అత్యంత క్రూరంగా వ్యవహరించారని తెలిపారు. సీఐతో తమకు జరిగిన అన్యాయాన్ని రేపల్లె డిఎస్పికి వివరించి దాడికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆలా వెంకట రమణ, ఊరబండి శివ పార్వతి, భూలక్ష్మి, అంగిరేకుల తిరుపతమ్మ, అంగిరేకుల శివమ్మ పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ రామలక్ష్మి

పిజిఆర్‌ఎస్‌లో దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి తెలిపారు. స్థానిక ఆర్డీఒ కార్యాలయంలో సోమవారం అర్జీలు స్వీకరించారు. భట్టిప్రోలు మండలం ఐలవరంకు చెందిన మాచర్ల మాధవరావు తమ వీధిలో సిసి రోడ్డు మంజూరు చేయాలని, చెరుకుపల్లి మండలం కొండపల్లికి చెందిన ఏమినేని వెంకటేశ్వరరావు తన భూమి రీ సర్వేలో విస్తీర్ణం తగ్గినదని, సదరు భూమిని మళ్లీ సర్వే చేయాలని, పొన్నపల్లికి చెందిన ఏమినేని వెంకటేశ్వరరావు తన భూమి రహదారి సమస్య పరిష్కరించాలని, పట్టణానికి చెందిన పమిడిమల కోటేశ్వరరావుకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని, పేటేరుకు చెందిన బేతపూడి ఏసుపాదం తమ ఇళ్ల మధ్య డొంక సమస్య పరిష్కరించాలని, నల్లూరికి చెందిన నిడమోలి వెంకటేశ్వరరావు భూముల మధ్య పంట కాలవ సమస్య పరిష్కరించాలని, పెదలంకకు చెందిన కారుమూరు భీమయ్య తన భూమిని వేరొకరు ఆక్రమించుకున్నారని, తన భూమి తనకు ఇప్పించాలని కోరారు. పిరాట్లంక, చోడయపాలెం నుండి లంకవాని దెబ్బకు మధ్య ఒక మండలం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు.

ధనుంజయరావుకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయునికి నివాళి

ప్రజాశక్తి - యద్దనపూడి

ఇంకొల్లు మండలం హనుమజీపాలెంకు చెందిన అత్తులూరి ధనుంజయరావు ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందగా సోమవారం ఆయన దశదినకర్మ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సహచర ఉపాధ్యాయులు దొప్పలపూడి మోహన్ బాబు పూలుమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయునిగా మాత్రమే కాక సామాజిక కార్యకర్త ఎంతో మందికి మార్గదర్శకంగా ధనుంజయరావు నిలిచాడని అన్నారు. ఎస్‌సి, ఆర్‌పి కన్వీనర్ రాము మాట్లాడుతూ ధనుంజయరావు విద్యార్థి దశలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకునిగా విద్యార్థుల సమస్యలపై పోరాడారని అన్నారు. డిఆర్‌డిఎ ఎపిఎం గోపి, వెంకటేశ్వర్లు, సింగయ్య, ప్రేమ్ చంద్ పాల్గొన్నారు.

టిడిపి నేత వెంకటేశ్వర్లు మృతి

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని పెద్ద ఉల్లగల్లు టిడిపి ఇంచార్జ్ వి వెంకటేశ్వర్లు (27) మృతి చెందాడు. వినాయక నిమజ్జనం సందర్భంగా రెడ్డినగర్ వద్దగల ఎన్‌ఎస్‌పి కాలువలో వినాయక నిమజ్జనంకు సోమవారం తెల్లవారు జామున వెళ్లారు. ఆ సమయంలో కాలువలో కొట్టుకు పోతున్న యువకుడిని కాపాడేందుకు వెంకటేశ్వర్లు కాలువలోకి దుకాడంతో బలమైన గాయమైయింది. వెంకటేశ్వర్లును దర్శి వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతు మృతి చెందాడు. టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, సాగర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

5న బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పరీక్ష పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా బహుమతులు ప్రధానం చేయనున్నట్లు రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు సోమవారం తెలిపారు. గత నెల 19న మండల స్థాయిలో జెడ్‌పి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించామని తెలిపారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జేసీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దష్టి సారించి గడువులోపు నాణ్యతతో పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని ఎ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు .కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా సంయుక్త కలెక్టర్ గోపాల కష్ణ , జిల్లా రెవెన్యు అధికారి బి. చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి రెడ్డి, వరకుమార్, కుమార్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా సకాలంలో పరిష్కరించేలా అధికారులు శ్రద్ద చూపాలన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారించినట్లు తెలిపారు. పిజిఆర్ఎస్ లో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చే అర్జీల పరిష్కారంపై ఐవిఆర్ఎస్ ద్వారా సంబంధిత అర్జీదారుల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తున్నందున అర్జీదారులతో అధికారులు మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి కళా ఉత్సవ పోటీలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఒంగోలు నగరం ప్రత్యేక సాంస్కృతిక వేదికగా మారనున్నట్లు పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ సి. శివరామ్ తెలిపారు. పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం ఆధ్వర్యంలో రీజినల్ స్థాయి కళా ఉత్సవ పోటీలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. రెండు రోజుల పాటు ఈ పోటీలు ఒంగోలులో తొలిసారిగా రీజినల్ స్థాయిలో నిర్వహించడం విశేషమన్నారు. ఈ కార్యక్రమం కోసం రిమ్స్ ఆడిటోరియాన్ని వేదికగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, అండమాన్ నికోబార్, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి నవోదయ విద్యాలయాల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఇందులో పాల్గొం టున్నట్లు ఆయన ర్కొన్నారు. ఈ పోటీలు విద్యార్థుల్లో సజనాత్మకత, ప్రతిభ, సాంస్కృతిక అవగాహన పెంపొందించేందుకు ఉపయోగపడతాయిని తెలిపారు.

వ్యవసాయ రంగాన్ని కాపాడుకొనేందుకు

రైతులు పోరాటాలకు సిద్ధం కావాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు

మాట్లాడుతున్న పమిడి వెంకటరావు

ప్రజాశక్తి-చీమకుర్తి

రాబోయే కాలంలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి రైతులకు పోరాటం తప్ప మరో మార్గం లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు తెలిపారు. స్థానిక పంగులూరి కష్ణయ్య భవనంలో రైతు సంఘం తొమ్మిదవ మండల మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెజవాడ శ్రీనివాసరావు,కుమ్మిత శ్రీనివాసరావు అధ్యక్ష వర్గంగా వ్యవ హరించారు. ఈ సందర్భంగా పమిడి వెంకటరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల నుంచి కాపాడు కోలేకపోతే రైతులు వ్యవసాయంలో నిలబడలేరని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలు పూర్తిగా వ్యవ సాయాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పే విధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఏ పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. వర్జీనియా లోగ్రేడ్ పొగాకు పదేపదే వేలం కేంద్రాల నుంచి వెనక్కి పంపుతున్నట్లు తెలిపారు. ఒక్కొక్క బ్యారెనుకు రూ. 4 లక్షల నుంచి 5 లక్షల వరకు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. వరి పంట గిట్టుబాటు కాక రైతులు సాగు నుంచి క్రమంగా దూరమవుతున్నారన్నారు. దీనివలన రాబోయే కాలంలో ఆహార సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉందన్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం మద్దతు రేటు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు సాక్షిగా రైతు రుణమాఫీ చేయాలని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం, ఆ హామీలను అమలు చేయకపోగా కొత్త చట్టాలను తీసుకొచ్చి ఉన్న కొద్దిపాటి మద్దతును వ్యవ సాయానికి లేకుండా చేస్తున్నా రన్నారు. నష్టాలను తట్టుకోలేక ఇప్పటికే పేద రైతులు ఆత్మహత్య చేసు కుంటున్నారన్నారు. జిల్లాలో ఇప్పటికే 12 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కె.బాబు మాట్లాడుతూ రాజకీయాలన్నీ భూమి చుట్టే కొనసాగు తున్నాయన్నారు. భూములను ఏ విధంగా కొట్టి కార్పొరేట్ల కంపెనీలకు ఇద్దామని ఆలోచనతోనే ఉన్నారని పేర్కొన్నారు. భూములను కాపాడుకోవడానికి, వ్యవ సాయంలో రైతాంగం నిలబడడానికి రాబోయే కాలంలో పోరాటం ఉధతం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె. జయంతి బాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగం ప్రమాదంలో పడిందన్నారు. బర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిలిపివేయడం సరికాదన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పుత్తూరు సురేష్ వ్యవసాయ రంగ పోరాటాలకు మద్దతు ప్రకటించారు

పలు తీర్మానాలకు ఆమోదం

లో గ్రేడ్ పొగాకును టన్ను రూ.20, 000 తగ్గకుండా ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని, రెవెన్యూ భూముల సమస్యలు పరిష్కరించాలని, ఒంగోలు డెయిరీని పునరుద్ధరించి పాడి పరిశ్రమలు కాపాడాలని, అమెరికా నుంచి పాలు, పత్తి , మొక్కజొన్న దిగుమతులను ఆపాలని తీర్మానించారు.

నూతన కమిటీ ఎన్నిక

రైతు సంఘం మండల అధ్యక్ష కార్య దర్శులుగా కుమ్మెత శ్రీనివాసరావు, బెజవాడ శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కొల్లూరు వెంకటేశ్వర్లు, మాదాల నరసింహారావు, క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, మూలే రామాంజనేయ రెడ్డి, ముంగమూరి ఆంజనేయులు, పొన్నగంటి, పొన్నపల్లి ఏడుకొండలు, వెలుగు శ్రీను, నల్లూరి కోటయ్య, మువ్వా లక్ష్మయ్య ఎన్నికయ్యారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మంత్రి

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న మంత్రి

ప్రజాశక్తి-మర్రిపూడి

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మండల పరిధిలోని పొన్నూరులో ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు సోమవారం పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పింఛన్లు తొలగిస్తు న్నారంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అర్హులైన ఏ ఒక్కరి పింఛనూ ప్రభుత్వం తొలగించడం లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన అందరికీ రాజకీయాల కతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒకటవ తేదీనే రాష్ట్రంలో 63 లక్షల మందికి రూ.27,29.66 కోట్లు పింఛన్లు ఇస్తున్నామని చెప్పారు. అన్నదాత సుఖీభవ, దీపం, స్త్రీ శక్తి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి నాంది పలికి పేద రైతు బిడ్డల్ని విదేశాలకు పంపిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని తెలిపారు. గ్రామంలోని బీసీ,ఎస్‌సి కాలనీ ప్రజలు దూరంగా ఉన్న కులాయి నుంచి మంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని మంత్రి దృష్టికి తీసుకురాగా, తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణమే ఆయా కాలనీలలో నాలుగు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ నారాయణ, కనిగిరి ఆర్‌డిఒ కేశవర్ధన్ రెడ్డి, ఎంపిడిఒ జగదీష్ , తహశీల్దారు జనార్ధన్, మర్రిపూడి, చిమటా సహకార సంఘాల అధ్యక్షులు యర్రమోతు శ్రీనివాసులు, మలసాని కోటేశ్వరరావు, నియోజకవర్గ సమన్వయ కర్త వీరనారాయణ, టిడిపి మండల కన్వీనర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి నీటిబొట్టూ ఇంకేలా మ్యాజిక్ డ్రైన్లు : మంత్రి

మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రతి ఇంటి నుంచి వచ్చే ప్రతి నీటి బొట్టు భూమి లోకి ఇంకే విధంగా మ్యాజిక్ డ్రైన్లు నిర్మించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. టంగుటూరు మండలం శివపురం గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించే మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో శివపురం గ్రామాన్ని మెడల్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. శివపురం గ్రామంలో మిగిలి పోయిన సిమెంటు రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు.త్వరలో గ్రామానికి రామతీర్థం జలాశం నీటి అందిస్తామని తెలిపారు. త్వరలో కొత్త రేషను కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జోసఫ్‌కుమార్, తహశీల్దారు జి. ఆంజ నేయులు, ఎపిఒ మాచర్ల, మల్లవరప్పాడు సర్పంచి రాచగర్ల వెంకటరావు, టిడిపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

రైతులు వద్ద ఉన్న నల్ల బర్లీ పొగాకును పభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుబాటి శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జుజ్జూరు జయంతి బాబు మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో ప్రైవేటు కంపెనీలు నల్ల బర్లీసాగుచేయాలని రైతులను ప్రోత్సహించినట్లు తెలిపారు. పొగాకు కొనుగోలు చేస్తామని నమ్మబలికి తీరి పంట చేతికొచ్చే సరికి కొనుగోలు చేయకుండా మోసం చేశారని ఆరోపించారు. రైతులు ఆందోళన చేపట్టడంతో ప్రభుత్వం పొగాకు కొనుగోలు చేస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు.జిల్లాలో 6 వేల మెట్రిక్ టన్నుల పొగాకు నిల్వ ఉన్నట్లు వ్యవసాయ అధికారులు తేల్చారన్నారు. ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా కేవలం 1000 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసజినట్లు తెలిపారు. మిగిలిన పొగాకు రైతుల వద్దనే నిల్వ ఉన్నట్లు తెలిపారు. రెండు నెలల క్రితమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా జమ కాలేదని విమర్శించారు. ఇప్పటికే కొనుగోలు చేసిన పొగాకుకు సంబంధించిన నగదు తక్షణం రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమైనందున పొగాకు పాడైపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మొత్తం పొగాకును కొనుగోలు చేయాలని కోరారు. ఆల్ పెన్షనర్స్ విశ్రాంత పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శేషయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తూ రైతాంగ సమస్యల పట్ల తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు దుయ్య బట్టారు. పొగాకు రైతుల ఆందోళన కు తమ అసోసియేషన్ సంఘీభావం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు.అనంతరం కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ 500 టన్నుల కొనుగోలుకు ఇప్పటికే ప్రభుత్వం ఆర్డర్ జారీ చేసిందని, ఆర్డర్ వచ్చిన వెంటనే కొనుగోలు కేంద్రాలను మళ్లీ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కనుపర్తి సుబ్బారావు, రైతులు చెరుకూరి వాసు, నల్లూరి ప్రసాద్, పోకిరి నాగరాజు, మేకల ప్రసాద్, హనుమంతరావు, పావులూరి రామారావు, గడ్డం ఏలీయ, పాలపర్తి యోన, దాసు పాల్గొన్నారు.